ప్రజాశక్తి
గురువారం 30 నవంబర్ 2023 5
శ్రీ సత్యసాయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

శింగనమల నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌ఛార్జి ఎవరన్న దానిపై ఆ పార్టీలో సర్వత్రా చర్చ నడుస్తోంది. బండారు శ్రావణిని నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా నియమించినట్టు ఒక లెటర్ సోషియల్ మీడియాలో ఇటీవల పెద్దఎత్తున సర్క్యులేట్ అయింది. అయితే అది అవాస్తవమని మరో లెటర్ కూడా సర్క్యులేట్ అయింది. పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు పేరుతో ఈ లెటర్లు సర్క్యులేట్ అవుతున్నాయి. ఈ లెటర్ల బయటకొచ్చిన నేపథ్యంలో అసలు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎవరన్నది చర్చ నడుస్తోంది.

శింగనమల

టిడిపి ఇన్‌ఛార్జి ఎవరు..?

- బండారు శ్రావణిశ్రీని నియమించారని లెటర్ సర్క్యులేట్
- అది అవాస్తవమని మరో లెటర్
- ఇంతకూ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎవరన్న దానిపై చర్చ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో బండారు శ్రావణి శింగనమల నియోజకవర్గంకు టిడిపి అభ్యర్థిగా పోటీ చేసింది. వైసిపి వేవ్‌లో ఓటమి చెందింది. ఆ తరువాత పోటీ చేసి ఓటమి చెందిన వారినే నియోజకవర్గ ఇన్‌ఛార్జీలుగా కొనసాగిస్తూ వచ్చారు. అదే బాటలో బండారు శ్రావణిని నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా కొనసాగించారు. కొంతకాలం తరువాత ఆమెకు వ్యతిరేకంగా కొంత మంది నాయకులు గళం వినిపించారు. ఈ నేపథ్యంలో ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిని టూమెన్ కమిటీ పేరుతో ఎక్కడా లేని విధంగా ఒక కమిటీని వేశారు. అంతకుముందు నుంచి ఉన్న నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బండారు శ్రావణిని తొలగిస్తున్నట్టు అధికార ప్రకటనేది లేదు. మొత్తం నియోజకవర్గ వ్యవహారాలు మాత్రం టుమెన్ కమిటీ ద్వారానే నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ లెటర్ బయటకు రావడం చర్చకు దారితీస్తోంది. గడిచిన మూడున్నర సంవత్సరాలుగా ఇన్‌ఛార్జీ వ్యవహారంలో గందరగోళం కొనసాగుతూనే ఉంది. ఇది క్షేత్ర స్థాయిలో పార్టీ నేతలు,కార్యకర్తల్లోనూ గందరగోళానికి దారితీస్తోంది. ఎవరి మాట వినాలో కూడా తెలియక కార్యకర్తలు, నాయకులు దిక్కుతోచని పరిస్థితుల్లోనున్నారు. ఇంత జరుగుతున్నా అధిష్టానం దీనికి ఫుల్‌స్టాప్ పెట్టే చర్యలేవి చేపట్టలేదన్న విమర్శలూ వ్యక్తమవుతున్నాయి. కొన్ని నెలల్లో ఎన్నికలు రాబోతున్న సమయంలోనైనా దీనికి స్పష్టతనిస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని ఆ పార్టీ కార్యకర్తలు వ్యక్తం చేస్తుండటం గమనార్హం. వచ్చే ఎన్నికల్లో మరోమారు బండారు శ్రావణికి టిక్కెట్టు ఇస్తారా.? లేక కొత్త వారికిస్తారా.? అన్న చర్చ కూడా ఇంకో వైపు నడుస్తోంది. ఇప్పటికే అనేక పేర్లు వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్ తెలుగుదేశం పార్టీలో త్వరలో చేరుతారాని, ఆయనకే టిక్కెట్టు ఉండే అవకాశముందని ప్రచారం నడుస్తోంది. ఇంకోవైపు కంబగిరి రాముడు, ఎంఎస్.రాజు తదితరులు కూడా టిక్కెట్టును ఆశిస్తున్న వారిలోనున్నారు. వీరందరూ టిక్కెట్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మార్పు ఉంటుందా.? లేక బండారు శ్రావణికే కొనసాగిస్తారా.? లేదా.? అన్నది చూడాల్సి ఉంది. కొత్త వారికి అవకాశమిస్తే తరువాత పరిణామాలు ఏ రకంగా ఉంటాయోనన్న చర్చ కూడా నడుస్తోంది. పాతవారు ఏ మేరకు సహకరిస్తారన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. ఏదిఏమైనా ఎన్నికలు సమీస్తున్న శింగనమల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో నెలకొన్న గందరగోళానికి పార్టీ ఫుల్‌స్టాఫ్ పెట్టలేకపోతోంది. ఎస్సీ రిజర్వు నియోజకవర్గంలోనే కాకుండా తెలుగుదేశం పార్టీకి పట్టున్న ఇక్కడ ఈ రకమైన గందరగోళం నెలకొంది.

పారిశ్రామికరంగం అభివృద్ధికి చేయూత

కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పారిశ్రామిక రంగ అభివద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివద్ధి చెందుతుందని కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల పారిశ్రామికవాడలు ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు కల్పనకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు. పుట్టపర్తి కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ వర్చువల్ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సువన సోని, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్ బాషా, పుట్టపర్తి ఎంపిపి ఎవి.రమణారెడ్డి, జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ, కప్పల బండ సర్పంచి చిన్న పెద్దన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మండలం కప్పలబండ పారిశ్రామికవాడ అభివద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయా శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో జిల్లాలో పారిశ్రామిక రంగం వేగంగా అభివద్ధి చెందుతుందని అన్నారు. నూతన సత్యసాయి జిల్లాలో కూడా పారిశ్రామిక వాడల అభివద్ధికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని హిందూపురం మండలం పారిశ్రామికవాడ గ్రోత్ సెంటర్‌కు సంబంధించి 7.15 కోట్ల వ్యయంతో ఇండస్ట్రియల్ పార్కులో మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పుట్టపర్తి మండలం కప్పలబండలో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.11.71 కోట్లు రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ద్వారా సూక్ష్మ మరియు చిన్న సంస్థల క్లస్టర్ అభివద్ధి కార్యక్రమం కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో వివిధ కంపెనీల స్థాపనకు కషిచేశామన్నారు. ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివద్ధి సాధ్యమవుతుందని దీనికే అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కప్పలబండ ఎంపిటిసి మధురిమ, హిందూపురం ఎంపిటిసి షేక్ షమీన్‌తాజ్, తూముకుంట సర్పంచి రత్నమ్మ, నాయకులు అబ్దుల్‌గనీ, డిక్కీ, పోలా వెంకటరమణ, డిజిఎం దేవకాంతమ్మ, మేనేజర్ ఎపిఎం మల్లికార్జున పలువురు యువ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి : కలెక్టర్

జిల్లాలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పనుల్లో నిర్మాణాల పురోగతి సాధించాలని కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు రెండవ విడత కార్యక్రమం అమలు తీరుపై మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ నరసయ్య, నోడల్ అధికారి శివారెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి చాంద్ బాషా, ఆర్డబ్ల్యూఎస్ అధికారి రషీద్ ఖాన్, మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో చేపట్టిన నిర్మాణాలు త్వరతగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సేవలు సంక్షేమ పథకాలు ప్రజలకు సంతప్తి స్థాయిలో అందాలనే లక్ష్యంతో అధికారులు నిబద్ధత బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. గహ నిర్మాణాల పనులను లక్ష్యాలను గ్రామ వార్డు సచివాలయాలలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా ఎంపీడీవోలు గహ నిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. అవసరమైన ఇసుక సిమెంట్ ఐరన్ కి ఎటువంటి కొరత లేదని ఇళ్ల నిర్మాణాల పనులలో లబ్ధిదారులకు పూర్తిస్థాయి సహకారం అందించి ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

బీసీలపై సిఎంది కపట ప్రేమ

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

బిసి నాయకులతో కలిసి పుస్తకం ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి పల్లె

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి బీసీలపై ఉన్నది కపట ప్రేమ మాత్రమేనని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఏద్దేవా చేశారు. వైసిపి పాలనలో బీసీలపై దాడుల గురించి రూపొందించిన పుస్తకాన్ని టిడిపి కార్యాలయంలో బుధవారం నాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ నా ఎస్టీలు, నా బీసీలు అని అంటున్న జగన్ బీసీల నడ్డి విరుస్తున్నాడని ఎద్దేవా చేశారు. నాలుగున్నరేళ్ల పాలనలో జగన్ బీసీలకు చేసింది ఏమీ లేదన్నారు. బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించి వారికి రాజకీయంగా అధిక పదవులు కేటాయించి వారి అభివద్ధికి కషి చేసింది ఒక్క తెలుగుదేశం పార్టీనే అన్నారు. బీసీలు అంటే తెలుగుదేశం, తెలుగుదేశం అంటే బీసీలన్నారు. జగన్ పాలనలో బీసీలపై దాడులు అక్రమ కేసులు తప్ప వారికి చేసింది ఏమీ లేదన్నారు. కులాలు పేరుతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఛైర్మన్ పదవులను కట్టబెట్టారు తప్ప ఆ కార్పొరేషన్లకు ఎలాంటి నిధులూ కేటాయించలేదన్నారు. ఛైర్మన్లు ఉత్సవ విగ్రహాల్లా మిగిలారన్నారు. బీసీల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారని ఆదరణ లాంటి అనేక బీసీ సంక్షేమ పథకాలను రద్దు చేశారని పల్లె ఆరోపించారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకువస్తామని పల్లె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ వాల్మీకి బోయ సాధికారిక అధ్యక్షుడు రామాంజనేయులు, బిసి నాయకులు కేశప్ప, వెంకటరమణ, వెంకటేష్, రాజప్ప, క్రిష్టప్ప, సోము, బీసీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివద్ధి : పల్లె

ఓబులదేవర చెరువు : మండల కేంద్రంలోని బిసి కాలనీలో "బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిచారు. ఆంధ్ర రాష్ట్ర అభివద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఆయన బీసీ కాలనీలో ఇంటింటికి తిరిగి భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు, చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి 15,000, ప్రతి రైతుకు ఏడాదికి, 20వేల రూపాయలు, నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భతి, ఇంటింటికీ తాగునీటి కొళాయి కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ బాగా కష్టపడి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పల్లె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ జయచంద్ర, బూదిలి ఓబుల్ రెడ్డి, నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు షేక్ నిజాం, జిల్లా తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ ఆర్‌ఎంపి జాకీర్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అంజనప్ప, మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మండోజి ఆరిఫ్ ఖాన్, షాను, మండ్యం చాంద్‌బాషా, రాజారెడ్డి, కంచి సురేష్, గంగాద్రి, నారపరెడ్డి, అంజన్ రెడ్డి, రాయల్ కుమార్, జనసేన పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

అవినీతికి హబ్‌గా పట్టణ ప్రణాళిక విభాగం - కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల ఆగ్రహం

ప్రజాశక్తి-హిందూపురం

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

మున్సిపల్ కార్యాలయం పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారో.. .కార్యాలయంలో కాలక్షేపం చేస్తున్నారో అర్థం కావాడం లేదని పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారినా ఎవరూ ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బుధవారం ఉదయం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు 4 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు. అంతుకకుముందు ప్రతిపక్ష కౌన్సిలర్ రమేష్ కుమార్‌తో పాటు టిడిపి కౌన్సిలర్లు జూలై నెలలో ఉదయం 1:30 గంటలకు సమావేశం జరగాల్సి ఉంటే 15 నిమిషాలు ఆలస్యం అయిందని సమావేశాన్ని వాయిదా వేశారని, ఈ సమావేశం 40నిమిషాలు ఆలస్యం అయినప్పటికీ ఎందుకు వాయిదా వేయలేదని కమిషనర్‌ను ప్రశ్నించారు. ఇదే సమసయంలోనే ఛైర్‌పర్సన్ ఛాంబర్‌లో ఉన్న ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లు, అధికార పార్టీ కౌన్సిలర్లు కౌన్సిల్ హాల్‌లోకి వచ్చారు. టిడిపి కౌన్సిలర్లు ప్రశ్నిస్తుండగా అధికారులు కౌన్సిల్‌ను కొనసాగించారు. టిడిపి కౌన్సిలర్ రమేష్‌తో పాటు మరికొంత పారిశుధ్యంపై ప్రశ్నించారు. నెల రోజుల నుంచి చెత్త తరలింపు ఆటోలు రావాడం లేదన్నారు. వార్డుల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతోందన్నారు. ప్రతి సచివాలయానికి ఒక శానిటరీ సెక్రెటరీ ఉన్నప్పటకీ వారు ఎక్కడు ఉంటున్నారో తెలియని పరిస్థితి ఉందన్నారు. దీనిపై కమిషనర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతు ఈ నెల నుంచి చెత్త తరలింపు ఆటో డ్రైవర్లు ఎజెన్సీ నిర్వహకులు వేతనాలు ఇవ్వలేదని కారణంతో ఆటోలను నిలబెట్టారన్నారు. ట్రాక్టర్ల ద్వారా చెత్తను కంపోస్టు యార్డుకు చెత్తను తరలించడానికి ఇప్పటికే పురపాలక సంఘంలో 8 ట్రాక్టర్లు ఉన్నాయని, దీనికి అదనంగా 4 అద్దెకు తీసుకున్నట్లు చెప్పారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తున్నామన్నారు. ఇంజినీరింగ్ విభాగంలో ఇప్పటికే సిబ్బంది తక్కువ ఉన్నారని, డిప్యూటేషన్‌పై ఉన్న ఎఈలను డిప్యూటేషన్ రద్దు చేసి, వారిని ఇక్కడే విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి అన్నారు. ఈ విషయం ఉన్నాతాదికారుల దృష్టికి తీసుకెళ్తామని కమిషనర్ సమాధానం ఇచ్చారు.

పురపాలక సంఘంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల్లో అవినీతి రాజ్యమేలుతుందని, పట్టణ ప్రణాళిక విభాగం అయితే అవినీతికి హబ్‌గా మారిందని కౌన్సిలర్ రోషన్ ఆలీ ఆరోపించారు. పురపాలక సంఘ కార్యాలయం సమీపంలోనే షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ కనీస చర్యలు తీసుకోవడం లేదన్నారు. పూర్తిస్థాయి సిబ్బంది లేకునప్పటికీ ఉన్న టిపిఓను మడకశిర నగర పంచాయితీకి ఎలా పొంపారని నిలదీశారు. వెంటనే డిప్యూటేషన్‌ను రద్దు చేయించి అతన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, డిప్యూటేషన్‌ను రద్దు చేయించడానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. రెవిన్యూ విభాగంలో టైటిల్ ట్రాన్స్‌ఫర్‌లో పెద్ద అవినీతి జరిగిందని, కమిషనర్ సంతకాలనే ఫోర్జరీ చేశారని ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికి ఎందుకు చర్యలు తీసుకోలేదని కమిషనర్‌ను కౌన్సిలర్ రోషన్ ఆలి నిలదీశారు. పలువురు కౌన్సిలర్లు వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అజెండాలోని నాలుగు అంశాలకు అందరూ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ మెంబర్లు, అన్ని విభాగాలకు చెందిన మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులు సత్వరం పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణ పనులు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎన్‌హెచ్ 342, ఎన్‌హెచ్ 716 జి, జాతీయ రహదారులు గ్రీన్ ఫీల్డ్ బెంగళూరు కడప విజయవాడకు సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమి లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఆయా మండలాలలో జరిగిన పురోగతి పెండింగ్ పనులపై ఆయా శాఖల అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లాలోని ముదిగుబ్బ, కోడూరు, బి.కొత్తపల్లి, గోరంట్ల, హిందూపురం, బెంగళూరు, కడప, విజయవాడకు సంబంధించిన అవార్డు పాస్ చేసిన భూములకు ఎన్‌హెచ్ యాక్ట్ ప్రకారం భూ సేకరణ అంశాలలో ఎలాంటి జాప్యం వహించరాదన్నారు. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపులు జరగాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్యలు ఉన్న తన దష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి, కదిరి, ధర్మవరం ఆర్డీవోలు భాగ్యరేఖ, వంశీకృష్ణరెడ్డి, రమేష్ రెడ్డి, నేషనల్ హైవే ఈఈ మధుసూదన్ రావు, డిఈ గిడ్డయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

3న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) శ్రీ సత్యసాయి జిల్లా రెండవ కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 3వ తేదీన హిందూపురం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం రామగిరి ఉన్నత పాఠశాల ఆవరణంలో యుటిఎఫ్ మండల నాయకులతో కలిసి ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘాన్ని స్థాపించి 50 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవ జిల్లా కౌన్సిల్ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లా ఆఫీస్ బేరర్స్, అన్ని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రామగిరి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలగొండ్ల శివయ్య, వినయ్ కుమార్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, మండల నాయకులు సురేష్, ఎంవి.శివారెడ్డి, ఉపాధ్యాయులు మహమ్మద్ అన్సర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలి

ఫ్రెషర్స్ డే వేడుకల్లో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి

ప్రజాశక్తి-హిందూపురం

నిర్దేశించుకున్న లక్ష్యానికి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా కృషి చేసి ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని స్థానిక ఎన్ఎస్‌పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రగతి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎన్ఎస్‌పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు సీనియర్ విద్యార్థులు స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రగతి మాట్లాడుతూ విద్యతో పాటు బహుముఖ రంగాల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. సరైన వయసులో సరైన నిర్ణయాలు తీసుకోవటం ద్వారా ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గమ్యాన్ని చేరుకునేంతవరకు జాగ్రత్తగా వ్యవహరించాలని, బాధ్యతగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థినుల సాంస్కతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తిరుమలమ్మ, ఐక్యూఎసి కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు వెంకటేశులు, యశోద, శ్రీధర్, ఎల్ఆర్ రమేష్, హేమా మారుతి. భోజప్ప, రవి నాయక్, పార్వతి. సుమంగళి, పోలయ్య, అశ్వర్థప్ప, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

'పురం'లో సవాళ్ల పర్వం..!

- టిడిపి, వైసిపి నేతల మధ్య మాటల యుద్ధం
- బహిరంగ చర్చ పేరుతో సవాళ్లు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నేతల మధ్య గత వారం రోజులుగా సవాళ్ల పర్వం నడుస్తోంది. హిందూపురాన్ని తాము అభివద్ధి చేశామంటే.. కాదే మేమే చేశామంటూ విమర్శలు చేసుకుంటున్నారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు వస్తారా అంటూ టిడిపి నాయకులు వైసిపి నేతలకు మూడు రోజుల క్రితం సవాల్ విసిరారు. బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని వైసిపి నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వెల్లడించారు. రెండు పార్టీల నేతలు చర్చల పేరుతో సవాళ్లు విసురుకోవడం మినహా బహిరంగ చర్చను నిర్వహించడం లేదు. తొలుత టిడిపి నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి బాలకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అభివద్ధి జరిగిందని చెప్పారు. పురపాలక సంఘంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను రూ.194 కోట్లతో పరిష్కరించామని తెలిపారు. జిల్లా ఆసుపత్రిని ఊహించని రీతిలో అభివద్ధి చేశామన్నారు. రహదారులు, చెరువులు అభివద్ధి చేయడంతో పాటు హంద్రీనీవా ద్వారా నీటిని తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. దీంతోపాటు అంతర్గత రహదారులు, ఇతర అభివద్ధి కార్యక్రమాలు ఎన్నో చేపట్టామని చెప్పారు. ఒక్క పురపాలక సంఘం అభివద్ధి కోసం బాలకష్ణ రూ.66కోట్లు మంజూరు చేయించినప్పటికీ ఆ నిధులను స్థానిక వైసీపీ నేతలు తీసుకురాలేకపోయారని విమర్శించారు. ఈ అంశాలపై తాము బహిరంగ చర్చకు సిద్ధం అంటూ వైసిపి నేతలకు సవాల్ చేశారు. దీనిపై వైసిపి నేతలు తీవ్ర స్థాయిలో స్పందించారు. టిడిపి నేతల సవాల్‌ను స్వీకరిస్తున్నామని, బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. బాలకృష్ణ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందినా హిందూపురం పురపాలక సంఘంతో పాటు నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి శూన్యం అని వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారు. ఎంతో గొప్పగా టిడిపి నాయకులు రూ.194 కోట్లతో హిందూపురం పురపాలక సంఘంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించామని చెబుతున్నారని, దీనిని పరిశీలిస్తే అసలు వాస్తవాలు తెలుస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అమత్ పథకం కింద మంజూరైన రూ 52 కోట్లు, రూ 114 కోట్లు పురపాలక సంఘం బ్యాంకు ద్వారా ఋణం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ:25 కోట్లు మిగిలిన రూ.3 కోట్లు పురపాలక సంఘంలోని మ్యాచింగ్ గ్రాంట్ చేర్చి రూ.194 కోట్లతో నీటి పంపకం లేని గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకుని వచ్చారని చెప్పారు. దీనికన్నా ముందే రూ 650 కోట్లతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి పిఎబిఆర్ నుంచి హిందూపురం వరకు నీటిని తీసుకువచ్చారని వైసిపి నాయకులు గుర్తు చేస్తున్నారు. ఆసుపత్రి విషయానికి వస్తే సమైక్యాంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు మాత శిశు ఆసుపత్రితో పాటు పశు సంవర్ధక శాఖ జిల్లా శిక్షణ కేంద్రం మంజూరు అయిందన్నారు. ఈ భవన నిర్మాణాల్లో సైతం అప్పటి బాలకష్ణ పిఎ శేఖర్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు. ఇక మార్కెట్ విషయానికి వస్తే ఉన్న మార్కెట్‌ను శిథిలావస్థలో చేరిందన్నారు. అనంతరం బాహుబలి సెట్టింగ్ తరహాలో రూ 100 కోట్లతో మార్కెట్ నిర్మాణం అంటూ ప్రభుత్వం నుంచి రూ.10 కోట్లు, వ్యాపారుల భాగస్వామ్యం కింద రూ.10 కోట్లు, పురపాలక సంఘం రూ.3 కోట్లు మొత్తం రూ.23 కోట్లతో మార్కెట్ నిర్మాణం చేపట్టారన్నారు. ఆ నిర్మాణం సైతం వ్యాపారులకు కాకుండా పాలకులకు అనుకూలంగా నిర్మాణం చేస్తూ, అది పూర్తికాకముందే తమ పేరు రావాలని ప్రారంభించారు. అసంపూర్తిగ ఉన్న మార్కెట్ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు కేటాయించి పూర్తి చేశామన్నారు. 40 సంవత్సరాల టిడిపి పాలనలో రైల్వే రోడ్డును విస్తరించ లేక పోయారని ఎద్దేవా చేశారు. పురపాలక సంఘంలో వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విస్తరణ చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే విస్తరణ దాదాపు పూర్తయ్యిందన్నారు. దీనికి నిధులు మంజూరు అయ్యాయని, త్వరలో రైల్వే రోడ్డు పూర్తి అవుతుందని తెలియజేశారు. హంద్రీనీవా ద్వారా తాము నీళ్లు తీసుకొచ్చామని అంటున్నా టిడిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో దాదాపు 70శాతంపైగా పనులు పూర్తి చేశారు. కేవలం 30 శాతం పనులు సైతం పూర్తి చేయకుండానే లేపాక్షిలో గుంతలో ఉన్నా వరద నీటికి జలహారతి ఇచ్చారని విమర్శించారు. చెరువుల అభివృద్ధిని విస్మరించి ఉన్న సురప్పకుంట చెరువును నిబంధనలకు విరుద్ధంగా పురపాలక సంఘానికి కేటాయించి, అనంతరం అటవీశాఖకు కేటాయించి, ఎదో అభివృద్ధి చేస్తామని చెరువులో ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు. వైసిపి హయాంలో లక్షలాది రూపాయాలను వెచ్చించి చెరువు కట్టలను వాకింగ్ ట్రాక్‌లుగా మార్చామన్నారు. ఇలా అభివృద్ధి, సంక్షేమం విషయంలో తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని వైసిపి నాయకులు అంటున్నారు. రెండు పార్టీల వారు ఎవరికి వారు బహిరంగ చర్చపై సవాల్ చేసుకుంటున్నారే తప్ప ఎక్కడా, ఎప్పుడు కుర్చొని వీటిపై చర్చిస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వడం లేదు. ఇప్పటికైన రెండు పార్టీల నాయకులు ఈ అంశాలపై బహిరంగ చర్చలు జరపాలని ప్రజలు కోరుతున్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు(ఫైల్‌ఫొటో)

విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు (ఫైల్‌ఫొటో)

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ప్రజాశక్తి-నల్లమాడ

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఆర్‌డిటి కార్యాలయంలో బుధవారం మండల స్థాయి 'జగనన్న చెబుదాం' స్పందన కార్యక్రమం నిర్వహించగా 138 వినతులు అందాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, డిఆర్ఒ కె.కొండయ్య, ఆర్‌డిఒ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్రవారా ల్లో ఒక్కో రోజు ఒక్కో మండలంలో 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ప్రజల అర్జీలకు అందించే పరిష్కార వేదికలు స్పష్టంగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ దేవేంద్రనాయక్, డిసిఒ కృష్ణనాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఎడి రామకృష్ణ, ఐసిడి ఎస్ పిడి లక్ష్మికుమారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివగంగప్రసాద్, డిపిఒ విజయ్‌కుమార్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్‌రావు, గ్రామ వార్డు నోడల్ అధికారి శివారెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కేంద్ర, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రుల రాక : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణబాబు

పుట్టపర్తి అర్బన్ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం(నేడు) జిల్లాకు రానున్నారని బుధవారం కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం మంత్రుల పర్యటన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోరంట్లలో నిర్వహిస్తున్న 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'ను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నర్సయ్య, ఐసిడిఎస్ పిడి లలిత కుమారి, వ్యవసాయ అధికారి సుబ్బారావు, డిఎంహెచ్ఒ ఎస్‌వి కృష్ణారెడ్డి, డిసిహెచ్ఒ తిపేంద్రనాయక్, పశుసంవర్ధక శాఖ జెడి శుభదాస్, సంక్షేమ అధికారులు నిర్మలజ్యోతి, శివలింగప్రసాద్, మోహన్ రావు, లీడ్ బ్యాంకు ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో నవీన్ నిశ్చల్

నవీన్ సమక్షంలో వైసిపిలో చేరిన యువకులు

హిందూపురం : ఎపి ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్ సమక్షంలో బుధవారం పురపాలక సంఘం పరిధిలోని నింకంపల్లికి చెందిన 50 మంది యువకులు వైసిపిలో చేరారు. వారికి నవీన్ నిశ్చల్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. నవీన్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నింకంపల్లి ఇమ్రాన్, ఫైసల్, షబ్బీర్, ఫైసల్‌ఖాన్, షహీద్‌ఖాన్, అఫ్జల్, మన్సూర్, టౌన్ ప్రెసిడెంట్ షైక్ అజాం, రహమాతపూర్ జబి హుస్సేన్, ముక్కడిపేట గిరి, వసీమ్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

రొద్దం : మండల పరిధిలోని నారనాగేపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త చాకలి నాగరాజు ఈ నెల 21వ తేదీ మృతి చెందాడు. దీంతో బుధవారం మాజీ సర్పంచులు నాగభూషణ, మనోహర్ రూ. 5వేల చొప్పున నాగరాజు భార్య బేబీ, తల్లికి రూ. 10వేలు అందజేశారు. కార్యక్రమంలో నాగభూషణ, లింగప్ప, గోవిందు, ధనంజయ, లోకేష్, సోమశేఖర్, మౌలాలి, రామాంజి, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లను సక్రమంగా నడపాలి

ప్రజాశక్తి-రొద్దం

అంగన్వాడీ సెంటర్లను సక్రమంగా నడపాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనురాధ సూచించారు. స్థానిక అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించగా పెనుకొండ ప్రాజెక్ట్ సిడిపిఒతో పాటు లేబర్ ఆఫీసర్ సత్యనారాయణ హాజరయ్యారు. సిడిపిఒ మాట్లాడుతూ సెంటర్లలో ప్రతి రోజూ సమయపాలన, పరిశుభ్రత పాటించాలని, మెనూ తప్పక అమలుచేయాలని ఆదేశించారు. లేబర్ ఆఫీసర్ వివిధ పథకాలను వివరించి అందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం స్థానిక ఎస్‌సి కాలనీ సెంటర్‌ను సిడిపిఒ సందర్శించారు.

ఓటు హక్కు కోసం వినతి

ప్రజాశక్తి-ముదిగుబ్బ

ఓటు హక్కు కల్పించాలని కోరుతూ చిత్రావతి రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా ముంపునకు గురైన పెద్దచికిళ్లరేవు, రాఘవపల్లి, హుస్సేన్‌పురం గ్రామాల ప్రజలు బుధవారం ధర్మవరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు మాట్లాడుతూ పెద్దజిగేల్లరేవు, హుస్సేన్‌పురం, రాఘవపల్లి గ్రామాల పరిధిలో 1000కి పైగా ఓటర్లు ఉన్నారని, వాటిని ముంపు గ్రామాలుగా ప్రకటించడంతో ఓటరు జాబితాలో వారి పేర్లు తొలగించారన్నారు. వారు ప్రస్తుతం గ్రామ సమీపంలో నూతన గృహాలు నిర్మించుకొని నివసిస్తున్నారని, సత్వరమే వారికి ఓటు హక్కు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయ ణస్వామి, లక్ష్మీనారాయణ, వ్యాబ్ నారాయణస్వామి, జయకృష్ణ, చలపతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కల్లుమర్రిలో కాంగ్రెస్ ముందడుగు

ప్రజాశక్తి-మడకశిర

మండల పరిధిలోని కల్లుమర్రి పంచాయతీలో బుధవారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మంజునాథ ఆధ్వర్యంలో 'ముందడుగు' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్లోటి, తడకలపల్లి, అగ్రంపల్లి, గంతలపల్లి, కల్లుమర్రి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బయపురెడ్డి, గోవిందరెడ్డి, తిప్పారెడ్డి, శ్రీరామరెడ్డి, తడకలపల్లి శేఖర్, మల్లేషప్ప, నరసింహప్ప, గంగప్ప, గుడిబండ రామలింగప్ప, మడకశిర టౌన్ ప్రెసిడెంట్ బాబుప్రసాద్, నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

ముందడుగు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్, తదితరులు

ధర్మవరం అభివృద్ధికి కృషి : మున్సిపల్ ఛైర్‌పర్సన్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి

పట్టణాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్ బ్రహ్మయ్య ఆచారి, గజ్జల శివ, గోరకాటి పురుషోత్తంరెడ్డి, తదితరులు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను తెలిపారు. కొత్తపేట వార్డులో కార్మికులకు పూర్తి స్థాయిలో పనిముట్లు అందజేయాలని, ఖాళీ స్థలాలు, నూతన బిల్డింగ్ యజమానుల నుంచి పన్నులు వసూలు చేయాలని, మున్సిపల్ స్థలాలను గుర్తించి కంచె వేయాలని, పూర్తిస్థాయిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన కమిషనర్ బండి శేషన్న పన్నుల వసూలులో నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్ట్రీట్ లైట్స్ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో వైస్ ఛైర్మన్లు వేముల జయరామిరెడ్డి, శంషాద్ బేగం, మాజీ ఛైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు షమీమ్‌బి, కేత లోకేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సైకో ప్రభుత్వంలో బిసిలపై దౌర్జన్యాలు, కేసులు

ప్రజాశక్తి-మడకశిర

సమావేశంలో మాట్లాడుతున్న పాండురంగప్ప

సైకో ప్రభుత్వంలో బిసిలపై రోజు రోజుకూ దౌర్జన్యాలు, కేసులు ఎక్కువవుతున్నాయని టిడిపి బిసి సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వివిఎం.పాండురంగప్ప తెలిపారు. రొళ్ల మండల పరిధిలోని కాల్వేపల్లి గ్రామంలో బుధవారం టిడిపి కుంచిటి వక్కలిగ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు బిఎల్ఆర్ వీరకేతరాయప్ప అధ్యక్షతన 'బిసిల పోరుబాట'పై సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథి పాండురంగప్ప మాట్లాడుతూ బిసిలందరూ కలిసి వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బిసిల పార్టీ అయిన టిడిపిని ఆదరించా లని కోరారు. సమావేశంలో సన్నమారేగౌడ్, జి.రాజన్న, ఈశ్వరప్ప, రామన్న, జయరామప్ప, బి.నారాయణప్ప, ఎస్.శ్రీరంగప్ప, సిద్దేగౌడ్, సిద్ధప్ప, మారెన్న, కాంతరాజు, చంద్రశేఖర్, రంగప్ప, మంజునాథ్, తుప్పన్న, ఈరన్న, బండి దొడ్డమారప్ప, బండి రమేష్, బండి కృష్ణమూర్తి , బండి రంగనాథ్, బండి గోవిందప్ప, వద్రహట్టి తిమ్మరాజు, జీర్గేపల్లి మంజునాథ్, రాజప్ప, సన్న రంగప్ప, రంగనాథ్, రమేష్, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

10న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

డిసెంబర్ 10వ తేదీ విజమవాడలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఛైర్మన్ ఎస్.ఎం.మైనుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్‌బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ ఎన్.గంగాద్రి అధ్యక్షతన మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. సురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఏకం చేసి అసోసియేషన్‌ను బలపరచటం లో భాగంగా 26 జిల్లాల్లో శాఖలు ఏర్పాటు చేశామన్నారు. డిసెంబర్ 10న విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించే మహాసభ వేదికపై రాష్ట్ర కమిటీ ఎన్నిక జరుగుతుందన్నారు. ఆ సభ ద్వారా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా ఎపి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు మధునాయక్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి సింహులు, వైస్ ఛైర్మన్ రమణ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రెజ్లర్ క్రీడాకారిణి ఉమాదేవికి సన్మానం

ప్రజాశక్తి-బత్తలపల్లి

రెజ్లర్ ఉమాదేవి భవిష్యత్తులో అత్యున్నతస్థాయికి ఎదిగాలని మండల ప్రజాప్రతినిధులు, అధికారులు ఆకాంక్షించారు. రష్యాలో జరిగిన ప్రపంచ రెజ్లింగ్ జూనియర్ ఛాంపియన్‌షిప్-49 కిలోల విభాగంలో ఉమాదేవి రజత పతకం సాధించడంతో బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి బగ్గిరి త్రివేణి, జడ్పిటిసి కోటి సుధ, ఎంపిడిఒ సాయిమనోహర్, వైస్ ఎంపిపిలు సాకే పార్వతి, గజ్జల వెంగళరెడ్డి, తదితరులు దుశ్శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. పోటీల్లో గెలుపొందిన రజత పతకాన్ని, సర్టిఫికెట్లను అందజేశారు. వారు మాట్లాడుతూ మండల పరిధిలోని సంగాల గ్రామానికి చెందిన పేద విద్యార్థిని ఉమాదేవి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ప్రపంచస్థాయి పోటీల్లో రాణించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు సుధాకర్, చాముండేశ్వరి, వైసిపి నాయకులు బగ్గిరి బయపరెడ్డి, బండి నాగభూషణ, చెన్నారెడ్డి, ఉమాదేవి తల్లిదండ్రులు నారాయణస్వామి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనతపై అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

రక్తహీనత వల్ల అనేక జబ్బులతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని డిప్యూటీ డిఎంహెచ్ఒ సెల్వి సాల్మన్ తెలిపారు. రక్తహీనతపై బుధవారం ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీవో హోంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాల బాలికలు, 45 ఏళ్ల లోపు మహిళలు రక్తహీనత వల్ల పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆకుకూరలు, సిరి ధాన్యాలతో పాటు క్రమం తప్పకుండా ఐరన్, విటమిన్-సి మాత్రలు వాడడం ద్వారా రక్తహీనతను అధిగమించవచ్చన్నారు. అనంతరం ఆర్‌డిటి వారు ఉచితంగా మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చిన్నారెడ్డి, ఐసిడిఎస్ అధికారిణి శైలజ, ఆర్డీ ప్రమీల, ఎటిఎల్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనతపై ర్యాలీ చేపట్టిన ఆర్‌డిటి, వైద్య సిబ్బంది

ముదిగుబ్బ : రక్తహీనత నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆర్‌డిటి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర రక్తహీనతను అధిగమించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలను, బాల్యవివాహం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డిటి అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు

బిఎల్‌ఒలపై కోర్టుకెళ్తాం

ధర్మవరం టౌన్ : నియోజకవర్గంలో కొందరు బిఎల్‌ఒలు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటరు జాబితాలో అక్రమాలను ఖండిస్తూ బుధవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి, అనంతరం ఆర్డీఓ రమేష్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్న బిఎల్‌ఒలను సస్పెండ్ చేయకపోతే మాజీ ఎమ్మెల్యే సూరి ఆధ్వర్యంలో కోర్టుకు వెళ్తామన్నారు. ఆర్డీఓను కలిసిన వారిలో సుదర్శన్‌రెడ్డి, గొట్లూరు చంద్ర, దుస్సా క్రిష్ణ, పరిటాల దస్తగిరి, తుంపర్తి పరమేశ్, రాజు, నారాయణస్వామియాదవ్, నబి రసూల్, మార్కెట్ రహీం, రాజశేఖర్‌రెడ్డి, ఓలేటి మురళి, గంధమనేని నారాయణస్వామి ఉన్నారు.

సిఎం జగన్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

అభివృద్ధి పనులపై సిఎంను కలిసిన ఎమ్మెల్యే

పుట్టపర్తి అర్బన్ : పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బుధవారం సిఎం జగన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని 193 చెరువులకు నీరందించేందుకు, గ్రామాల్లో సీసీ రహదారులు, పల్లెలకు నూతన తారు రోడ్లకు, చిత్రావతి నది సుందరీకరణకు నిధులు మంజూరు చేయాలని, ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో జాతీయ రహదారుల నిర్మాణంపై సిఎం ఆరా తీశారన్నారు. ముఖ్యంగా పుట్టపర్తిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి 'బత్తల' రూ. 2 లక్షల వితరణ

కదిరి టౌన్ : నంబులపూలకుంట మండల పరిధి లోని కటకంవారిపల్లిలో వెలసిన వెంకటేశ్వరస్వామి సమేత రేణుకఎల్లమ్మ దేవస్థానానికి వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ. 2 లక్షలు వెచ్చించి మూల విగ్రహాలు, మౌలిక సదుపాయాలు కల్పించారు. బత్తల కుటుంబ సభ్యులు బుధవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బత్తల వెంకటరమణ, సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ, బత్తల ఆదినారాయణ, సైదాపురం రమణ, సంపంగి గోవర్ధన్, కృష్ణ వేమారెడ్డి, ఆంజనేయులు, ఓబుల్‌రెడ్డి, రామచంద్ర, వేణుగోపాల్, పాల్గొన్నారు.

ఆలయ పున:నిర్మాణానికి శంకుస్థాపన

కదిరి టౌన్ : రూరల్ మండల పరిధి లోని కాలసముద్రంలో పురాతన కోదండరామ స్వామి దేవస్థానం పున:నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ సహకారంతో సిజిఎఫ్ నిధులు రూ. 1.25 కోట్లతో ఈ దేవస్థానం పున: నిర్మాణం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్‌ఐవిపై అవగాహన

కదిరి టౌన్ : హెచ్‌ఐవి, ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జన జాగృతి మేనేజర్ శ్రీనివాసులు, బ్లడ్ బ్యాంక్ జాన్ విద్యార్థులకు సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం జన జాగృతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు విద్యార్థులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి గోడ పత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్మిత, అధ్యాపకులు, ఒఆర్‌డబ్ల్యు నీరజ, ప్రభావతి, ప్యారి సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అవకతవకలపై టిడిపి ఫిర్యాదు

పెనుకొండ : ఓటరు జాబితాలో అవకతవకలపై టిడిపి ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కె.కార్తీక్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఓటరు నమోదు, తొలగింపులు, మార్పులు, చేర్పులు, తదితర అంశాలపై సబ్ కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. టిడిపి జిల్లా ఆఫీస్ సెక్రటరీ సాయిప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా చనిపోయిన వారి, ఊరు విడిచి వెళ్లిన వారి, బూత్‌లో గుర్తించ లేని వారి, డబుల్ ఎంట్రీ ఉన్న వారి వివరాలు తెలిపి వాటిని తొలగించాలన్నారు. వినతి ఇచ్చిన వారిలో టిడిపి పట్టణ కన్వీనర్ రవిశంకర్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు అండ్రూస్ ఉన్నారు.

ఆర్టీసీ కార్మికులపై వేధింపులు తగదు

మడకశిర : ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న ఉద్యోగులను వేధించడం మానుకోవాలని ఎపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని డిపో మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ డిపో మేనేజర్ సొంత నిర్ణయాలు తీసుకుని పిటిడి ఉద్యోగులను మానసికంగా వేధిస్తున్నారన్నారు. డ్రైవర్లను శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకో వడం లేదన్నారు. కెఎంపిఎల్, ఈపికె కౌన్సిలింగ్ పేరుతో నిత్యం భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి డిపోలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి : బత్తలపల్లి గ్రామంలో కంది పంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహించినట్లు మండల గణాంక శాఖ అధికారి(ఎఎసి) డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ తెలిపారు. రైతు నాగశేషు సాగు చేసిన కంది పంటలో ఎఎసి ఆధ్వర్యంలో విహెచ్‌పి హరిప్రియ ప్రభుత్వం నిర్దేశించిన కొలతల మేరకు ప్రయోగాలు నిర్వహించారు. ఎఎసి మాట్లాడుతూ పంటల బీమా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటకోత ప్రయోగాలు నిర్వహించినట్లు తెలిపారు. కంది పంట కోసి ఎండబెట్టిన ఏడు రోజుల తర్వాత తూనికలు వేసి పంట దిగుబడి అంచనా వేస్తామని తెలిపారు. ఈ ప్రయోగాలకు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి జిల్లా కో ఆర్డినేటర్ చంద్రమోహన్ హాజరైనట్లు తెలిపారు.

కంది పంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతుళ్ల మృతి

ప్రజాశక్తి-రొద్దం

మండల పరిధిలోని రెడ్డిపల్లిచెరువుగట్టుపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఫణిందర్‌రెడ్డి(33), ఆయన కుమార్తె గౌతమి(4) మృతిచెందారు. ఫణిందర్‌రెడ్డి కియా పరిశ్రమలో ఉద్యోగి. కుమార్తెకు జ్వరం రావడంతో ఇద్దరూ స్కూటీపై కర్నాటకలోని వెంకటాపురం గ్రామం బయల్దేరారు. హిందూపురం వైపు నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు గ్రామ సమీపంలోని చెరువుగట్టుపై వీరిని ఢీకొనడంతో తండ్రి, కుమార్తె అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఎస్ఐ వలిబాషా సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పెనుకొండ ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ బస్సును స్టేషన్‌కు తీసుకెళ్లి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఫణిందర్‌రెడ్డికి భార్య కావ్య, కుమారుడు ఉన్నారు. కాగా రెడ్డిపల్లి చెరువుగట్టుపై దట్టంగా ముళ్లపొదలు పెరగడం, విపరీతమైన మలుపులు ఉండడం, రోడ్డు వెడల్పుగా లేకపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

ప్రమాదంలో మృతిచెందిన ఫణిందర్‌రెడ్డి, గౌతమి

అర్హులందరికీ ఓటు హక్కు : ఆర్డీఓ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన ఆర్డీఓ రమేష్‌రెడ్డి

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామని ఆర్డీఓ రమేష్‌రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం ఆయన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి ఓటరు జాబితాలో అభ్యంతరాలను తెలుసుకున్నారు. నాయకులు మాట్లాడుతూ కొందరు బిఎల్‌ఒలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ల మేరకు ఓట్లు తొలగిస్తున్నారని ఆధారాలతో ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. తప్పుడు జాబితాపై వెంటనే విచారణ జరిపించాలని కోరారు. స్పందించిన ఆర్డీఓ ఫిర్యాదులపై విచారణ జరిపి తప్పుడుగా నమోదు చేసిన బిఎల్‌ఒలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఉపతహశీల్దార్ హంపయ్య, నాయకులు గుర్రం శీన, పురుషోత్తంగౌడ్, మేకల రామాంజనేయులు, సుదర్శన్‌రెడ్డి, గొట్లూరు చంద్ర, బోడగల గిరిధర్, దుస్సా క్రిష్ణ, రాప్తాటి రాము, పరమేశ్, నబి రసూల్, గోపాల్, బెస్త శ్రీనివాసులు, అడ్డగిరి శ్యాంకుమార్ పాల్గొన్నారు.

కళ్యాణ మండపానికి ఎమ్మెల్యే దంపతుల విరాళం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి భార్య సుప్రియ

ముదిగుబ్బ మండల పరిధిలోని భూదానంపల్లి గ్రామంలో బూదలమ్మ అమ్మవారి కళ్యాణ మండపం నిర్మా ణం కోసం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సతీమణి సుప్రియ బుధవారం రూ. 5 లక్షల విరాళం అందజేశారు. అలాగే సుప్రియ పట్టణంలోని పోతుకుంట గ్రామంలో వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు రూ. 50 వేల విరాళం అందజేశారు. ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావం, దాన గుణం అలవర్చు కోవాలన్నారు. అనంతరం పట్టణంలోని కోట కురుబవీధిలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనుల ప్రారంభో త్సవానికి ఎమ్మెల్యేలు కేతిరెడ్డి, శంకరనారాయణ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మల్లికార్జున, గుర్రం శీన, రంగారెడ్డి, ఎస్పీ బాషా, తొండమాల రవి, దేవర సూర్యనారాయణ, ఖలీల్ అహ్మద్, కోటి వెంకటేష్ పాల్గొన్నారు.

సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేద్దాం

ప్రజాశక్తి-బత్తలపల్లి

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి త్రివేణి, చిత్రంలో జడ్పిటిసి కోటి సుధ

మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేద్దామని ఎంపిపి బగ్గిరి త్రివేణి, జడ్పిటిసి కోటి సుధ పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎంపిడిఒ సాయిమనోహర్ 'మన ఊరు-మన వ్యర్థాలు-మన భవిష్యత్తు' అనే అంశాన్ని లక్ష్యంగా తీసుకున్నారని దీనిని అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇంటి పట్టా పొంది గృహం నిర్మించుకోని వారికి నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బత్తలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో టిసి, మార్కుల జాబితా కోసం హెచ్‌ఎం విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఎంఇఒ సుధాకర్‌నాయక్‌కు ఫిర్యాదు చేశారు. గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపిడిఒను కోరారు. అంతకుముందు సభ కార్యాలయ అటెండర్ మృతికి 2 నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేసింది. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, వైస్ ఎంపిపిలు గజ్జల వెంగళరెడ్డి, సాకే పార్వతి, సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ మెంబర్, కార్యదర్శులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలయ్యపై అనుచిత వ్యాఖ్యలు తగదు

ప్రజాశక్తి-హిందూపురం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు మహిళలు

ఎంపి గోరంట్ల మాధవ్ న్యూడ్ కాల్‌పై నోరు మెదపని వైసిపి శ్రేణులు, ఎమ్మెల్యే బాలయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాళ్లు రామాంజనమ్మ, పరిమళ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం జరిగిన సత్య దూరమైనటువంటి అంశాన్ని పట్టుకుని దాన్ని వక్రీకరించి చిల్లర రాజకీయాలు చేయడం నీచమన్నారు. పురంలో సిఎం జగన్ పోటీ చేసినా బాలయ్యను ఓడించడానికి సాధ్యం కాదన్నారు. వైసిపి ఇన్‌ఛార్జి దీపిక భర్త వేణురెడ్డి, చల్లాపల్లి బాబురెడ్డి ఇసుక దందాలు, బెదిరింపులు ఆపాలని లేనిచో ప్రత్యక్ష పోరాటాలు చేస్తామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు భారతి, మహాలక్ష్మి, మంజుల, తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, శ్రీదేవి, చెన్నమ్మ, లక్ష్మీదేవి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

కరపత్రాలులోని అంశాలను వివరిస్తున్న సామకోటి

పుట్టపర్తి క్రైమ్ : టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లిలో బుధవారం చేపట్టిన 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా తెలుగుతమ్ముళ్లు ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టోలోని అంశాలను తెలిపే కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేశవనాయుడు, పాపారెడ్డి, నరసింహులు, నాగరాజు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ : 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా మండల పరిధిలోని అయ్యప్పగారిపల్లిలో టిడిపి నాయకుడు పల్లపు జయచంద్రమోహన్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఇంటింటా తిరిగి విస్తృత ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సుప్రియ, బైముదక సోము, రామాంజనేయులు, సాయికుమార్, పల్లపు ప్రసాద్, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు .

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-పెనుకొండ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సురేష్‌కుమార్

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని గ్లోబల్ జెన్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ శ్రీనివాసులు అధ్యక్షతన సత్యసాయి కన్స్యూమర్ అవేర్‌నెస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సురేష్‌కుమార్, శ్రీనివాసులు మాట్లాడుతూ కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తద్వారా మోసపోతే వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చన్నారు. చట్టాన్ని ఎలా ఉపయోగించుకోవాలి, వాటి వల్ల ఉపయోగాలను తెలిపారు. వినియోగదారుల సేవలపై ప్రచురించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. వినియోగదారుల చైతన్యం కోసం ఏర్పాటుచేసిన పత్రికలను శ్రీనివాసులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, వినియోగదారుల సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు

ముదిగుబ్బలో...

హిందూపురంలో..

బత్తలపల్లిలో..

ప్రజాశక్తి-మడకశిర

'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం మలేరొప్పం సచివాలయం పరిధిలోని బేగార్లపల్లి వైఎస్ఆర్ సర్కిల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి వైసిపి జెండాను ఆవిష్కరించారు. అలాగే సంక్షేమ పథకాల బోర్డ్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి కౌన్సిలర్లు బలరాం, సిద్దప్ప, వైసిపి నాయకులు జయరాజ్, పుట్ట కామప్ప, ఈశ్వర్(విక్రమ్), జిల్లేడుగుంట మంజునాథ్, నాగేంద్ర, రామకృష్ణ, ప్రసాద్, అంజలి, శ్రీనివాసులు, చిన్నప్పరెడ్డి, నవీన్, డీలర్ హారున్ పాల్గొన్నారు.

హిందూపురం : సిఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మరోమారు వైసిపిని ఆశీర్వదించా లని ఇన్‌ఛార్జి దీపిక కోరారు. పురపాలక సంఘం పరిధిలోని 7, 29వ వార్డులో కౌన్సిలర్లు నాసిరబాను, రోషన్ అలీల అధ్యక్షతన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వార్డు పరిధిలో వైసిపి జెండాను, సంక్షేమ పథకాలను తెలిపే బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి, సాధిక్, కొటిపి హనుమంతరెడ్డి, శివశంకర్ రెడ్డి, నౌషాద్, కౌన్సిలర్లు షాజియా, ముస్తాక్, మల్లికార్జున, ఇర్షాద్, గిరి, నాగేంద్రమ్మ, కోఆప్షన్ మెంబర్ రహమత్, నాయకులు మహేష్, నాగరాజు, చాంద్, కవిత, దాదు, నక్కలపల్లి శ్రీరామిరెడ్డి పాల్గొన్నారు.

బుక్కపట్నం : వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని ఎంపిపి శ్రీధర్‌రెడ్డి, సర్పంచి నాగమణి తెలిపారు. మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గుర్తించి ప్రతి ఒక్కరూ వైసిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కేశవయ్య, సర్పంచి గోవిందరెడ్డి, క్రిష్టప్ప, కృష్ణయ్య, రఘు, తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : కులమతాలు, పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందని ఎంపిపి బగ్గిరి త్రివేణి, జడ్పిటిసి కోటి సుధ, వైస్ ఎంపిపి గజ్జల వెంగళరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామ సచివాలయంలో సర్పంచి బండి సరస్వతమ్మ అధ్యక్షతన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే పోస్టర్‌ను ఆవిష్కరించారు. రామాపురంలో 'మా నమ్మకం నువ్వే జగన్' బ్యానర్‌ను, వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సాయమనోహర్, కార్యదర్శి పద్మావతి, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఎంపిటిసి రమణమ్మ, సర్పంచులు నాయుడు, గోపాల్, నాయకులు గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, బగ్గిరి బయపరెడ్డి, కప్పల నారాయణస్వామి, నాగన్న, బండి వీరనారప్ప, నాగభూషణ, పెదయ్య, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : మండల పరిధిలోని హేమావతి గ్రామ సచివాలయంలో సర్పంచి తిప్పేస్వామి ఆధ్వర్యంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డ్‌ను, వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి, ఎంపిపి ఈరన్న, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, రసూల్‌బాషా, ఇఒఆర్‌డి నాగముని, పంచాయతీ కార్యదర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల పరిధిలోని దొరిగల్లు గ్రామ సచివాలయంలో ఎంపిపి ఆదినారాయణయాదవ్ ఆధ్వర్యంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి రాణి, వైసిపి మండల కన్వీనర్ సివి.నారాయణరెడ్డి, జడ్పిటిసి తిరుమల సేవేనాయక్, మల్లగుండ్ల భాస్కర్, వెంగల్‌రెడ్డి, నాయకులు చంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'పై అవగాహన

ప్రజాశక్తి-గాండ్లపెంట

'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యద ర్శులు, వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఒ రామానాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి సచివాలయంలో 250 మంది చొప్పున ఆసక్తి కలిగిన క్రీడాకారుల పేర్లు రిజిస్టర్ చేయించాలన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమం లో ఎంఇఒ కృష్ణనాయక్, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, బాషా, భవానీ, రఫీ, శంకర్‌నాయుడు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నల్లచెరువు : 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై స్థానిక జడ్పి హైస్కూల్‌లో గ్రామ వాలంటీర్లు, పంచాయతీ సెక్రటరీలకు ఎంపిడిఒ శకుంతల, ఎంఇఒ తిరుపాల్ నాయక్, పిఇటి షఫీ అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో క్రీడా పోటీలు నిర్వహిస్తారని, విజయవంతం చేయాలని కోరారు.

కదిరి టౌన్ : 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ అంజనప్ప అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. గ్రామ సచివాలయాల ద్వారా క్రీడాకారుల నమోదు, ఆటల షెడ్యూల్, రూపకల్పన వాలంటీర్లకు శిక్షణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఇఒ చెన్నకృష్ణ, పిఇటిలు పాల్గొన్నారు.

చీనీ మొక్కల తొలగింపు

112 చెట్లను తొలగించిన గుర్తుతెలియని వ్యక్తులు

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండల పరిధిలోని జొన్నలకొత్తపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 93లో పొలంలో రైతు ఆదినారాయణ ఇటీవల సాగు చేసిన చీనీ చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి తొలగించారు. వారం రోజుల క్రితం రైతు చెట్లను నాటారు. వీటిని మంగళవారం రాత్రి 112 చెట్లను తొలగించారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఐ వంశీకష్ణ పొలాన్ని పరిశీలించారు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

జొన్నకొత్తపల్లి గ్రామంలో తొలగించిన చీనీమొక్కలను పరిశీలిస్తున్న పోలీసులు

చెడ్డీ గ్యాంగ్ దొంగలొచ్చారు జాగ్రత్త : సిఐ

పోలీసులు విడుదల చేసిన చెడ్డీగ్యాంగ్ ముఠా సభ్యుల ఫొటోలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణ శివారు ప్రాంతాల్లో క్రూరమైన చెడ్డీ గ్యాంగ్ దొంగలు సంచరిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టూ టౌన్ సిఐ అశోక్ కుమార్ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ రాత్రి వేళ ఎవరైనా తలుపు తట్టినా, కాలింగ్ బెల్ కొట్టినా, ప్రమాదం ఉందని అరిచినా ఎవరని నిర్ధారించుకోకుండా తలుపు తీయవద్దని సూచించారు. అనుమానిత వ్యక్తులు కనిపించినా, అనుమానం కలిగేలా ప్రవర్తించినా డయల్ 100కు, సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దొంగలు తాళం వేసిన ఇళ్లను గుర్తించి చోరీలకు పాల్పడుతారని, కావున బంగారు ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్‌లో భద్రపరుచుకోవాలన్నారు.

కదిరి టౌన్ : దొంగతనాలకు పాల్పడే ముఠా జిల్లాలోకి ప్రవేశించిందని, కావున కొత్త వ్యక్తుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సిఐ నారాయణరెడ్డి సూచించారు. ఆయన మాట్లాడుతూ నలుగురు సభ్యుల ముఠా రైల్వే స్టేషన్, పాత లాడ్జిలు, తదితర ప్రాంతాల్లో ఉంటూ రాత్రి వేళ పట్టణ ప్రాంతానికి దూరంగా ఉంటున్న నివాసాలను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడతారని తెలిపారు. కావున ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

సిప్ అబకాస్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రతిభకనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రమేష్

ప్రజాశక్తి-హిందూపురం

జాతీయ స్థాయిలో నిర్వహించిన సిప్ అబకాస్‌లో నారాయణ ఈ టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బుధవారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ధీరజ్ కృష్ణ ప్రథమ స్థానం, కుమార్ ద్వితీయ స్థానాలను సాధించగా సాయి ప్రవాచన, సాయి రుష్యత్, ధృవిత్, రంజితలు మంచి ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎఓ నవీన్‌తో పాటు ఉపాధ్యా యులు, విద్యార్థులు అభినందించారు.